తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం,12.07.2024 పేజీలు : 08
Follow :

# మర్యాదపూర్వక కలయిక

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వెలిచాల, సుడా చైర్మన్





**కరీంనగర్ బ్యూరో, జులై 11 (జనంసాక్షి)** :గురువారం రోజు కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఉన్న పలు అభివృద్ధి పనులపై చర్చించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తప్పకుండా అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి అయ్యేలాగా చూస్తా అని భరోసా ఇచ్చారని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సుడా చైర్మన్ గా భాద్యతలు స్వీకరించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా గురువారం రోజు వారి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వానికి పేరు తెచ్చే విధంగా పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు

**పాఠశాల విద్యపై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు, సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,జూలై 11(జనంసాక్షి) :** ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాల విద్యపై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లతో సమీక్షించారు.ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు, కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలల మానిటరింగ్, విద్యా బోధన విధానాలు, ప్రస్తుత విద్యా సంవత్సరం రూపొందించుకున్న లక్ష్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలలో చదివే విద్యార్థుల పట్ల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతి వారం కాంప్లెక్స్ పరిధిలో కనీసం 3 పాఠశాలలను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు.పాఠశాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు పాఠశాలలో కనీసం హాఫ్ డే ఉండాలని, పాఠ్యాంశాల బోధన వినాలని, పాఠశాలకు మంచి ఉపయోగకరమైన మిగతా 2లో..



# ఇచ్చిన హామీలు అమలు చేస్తాం

- రెండు లక్షల ఉద్యోగాలు విడతల వారీగా భర్తీ చేస్తాం
- హరీశ్‌రావు , కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలి
- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్,జూలై 11(జనంసాక్షి):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట మేరకు విడతల వారీగా 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకుంటామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. గురువారం మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ప్రతిపక్షాలు నిరుద్యోగులను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటున్నారని హరీష్ రావు కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ అని సీఎం రేవంత్ రెడ్డి వర్గాలకు ఆమోద యోగ్యమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.

# డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలి

**బారాస విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్**

**సిరిసిల్ల టౌన్ జూలై 11 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డిఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. సిరిసిల్లలో నేతన్న చౌక్ వద్ద బారాస విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మోకాళ్ళ పైన కూర్చొని నోటికి నల్ల గుడ్డను కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీలో ఉద్యోగ పోస్టులు పెంచాలని రెండు మూడు రోజుల నుండి నిరుద్యోగులు, విద్యార్థులు నిరసన కార్యక్రమం తెలియజేస్తుంటే కవరేజ్ కి వెళ్ళిన విలేకరుల పైన నిరుద్యోగుల పైన లాఠీచార్జ్ చేయడం సిగ్గుచేటన్నారు. పోలీసులు విలేకరులను కొట్టడమే కాకుండా బీఆర్ఎస్ విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం శోచనీయమని అన్నారు .ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వెంటనే నిరుద్యోగులకు డిఎస్సీ అభ్యర్థులకు తగిన న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మట్టే శ్రీనివాస్ ఒగ్గు అరవింద్, వెంకటేష్, శ్రీనివాస్, తిరుపతి, వంశీ, కోడి రోహిత్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



మిగతా 2లో..



# ప్రజల కోసమే ప్రజాపాలన

**ప్రజాపాలన సేవా కేంద్రం పరిశీలించిన కలెక్టర్**

**ముస్తాబాద్, జూలై 11( జనంసాక్షి):** ముస్తాబాద్ లోని ప్రజాపాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. ముస్తాబాద్ లోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ గురువారం పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆన్లైన్ లో వివరాలు నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. ఇక్కడ ఎంపీడీఓ రాజేందర్, ఎంపీ ఓ శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

**జమ్మికుంట, జులై 11 (జనం సాక్షి)**

:జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రతి ఏటా జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇది ప్రపంచ జనాభాలో పెరుగుతున్న సవాళ్లు, ప్రభావాలపై అవగాహన పెంచడానికి ఉద్దేశించిన కార్యక్రమం. పెరుగుతున్న జనాభా చాలా ఆందోళన కలిగించే విషయం కాగా ప్రపంచ జనాభాకు సంబంధించిన కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం, పేదరికం, మాతృ ఆరోగ్యం, మానవ హక్కులు వంటి జనాభా సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ప్రపంచ జనాభా దినోత్సవ లక్ష్యం. సామాజిక, ఆర్థిక, పర్యావరణ సమస్యలను విశ్లేషించడానికి ప్రపంచ జనాభా దినోత్సవాన్ని మిగతా 2లో..



# చిన్న కుటుంబం చింతలు లేని కుటుంబం

**ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం**

సుల్తానాబాద్,జూలై 11(జనంసాక్షి) : చిన్న కుటుంబం చింతలు లేని కుటుంబం అని గర్రపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అనుదీప్ అన్నారు. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని గర్రపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి జనాభా నియంత్రణ మన అందరి బాధ్యత అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అనుదీప్ సూపర్వైజర్ వెంకట్ రెడ్డి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఎల్ఐసి సేవలు

**పెద్దపల్లి ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ప్రేమ్ సాగర్ రెడ్డి**



**పెద్దపల్లి,జూలై 11(జనంసాక్షి) :** ప్రజలకు అందుబాటులో ఎల్ఐసి సేవలు అందిస్తున్నట్లు పెద్దపల్లి ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ప్రేమ్ సాగర్ రెడ్డి తెలిపారు. పెద్దపల్లి పట్టణం శ్రీచైతన్య కాలనీ చీకురాయి రోడ్డు నెంబర్- 2 లో దీక్ష అకాడమీ ఐఐటీ నీట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎల్ఐసి పాలసీదారుల సేవా కేంద్రాన్ని గురువారం బ్రాంచ్ మేనేజర్ ప్రేమ్ సాగర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్ఐసి పాలసీదారుల కోసం నిరంతరం కొత్త విధానాలతో పాలసీదారులకు అనుకూలంగా సేవలను అందిస్తూ ఇంటి వద్దకే డిజిటల్ సర్వీస్ విధానాన్ని ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇలాంటి అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబిఎం అచ్యుతరావు, కౌన్సిలర్ ఎరుకల కల్పన రమేష్, సీనియర్ డెవలప్ మెంట్ అధికారి రాజశేఖర్, నిర్వాహకుడు కాసారపు అశోక్, ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు.

# జూలై 12న ద్విచక్ర వాహనాల వేలం నిర్వహణ

**ఎక్సైజ్ శాఖ ఇన్స్ పెక్టర్ శిరీష**

**పెద్దపల్లి,జూలై 10(జనంసాక్షి) :** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, పెద్దపెల్లి పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను జూలై 12 న ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ శాఖ ఇన్స్ పెక్టర్ శిరీష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వేలంలో పాల్గొనాలనుకునే వారు మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ ఇచ్చిన అప్ సెట్ ధరలో 50 శాతం ధరావత్తు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనవచ్చని, ఇట్టి డిపాజిట్ వాహనం వేలంలో రానివారికి తిరిగి ఇవ్వబడుతుందని, వాహనాల గురించి ఏదైనా సందేహం ఉంటే పెద్దపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నందు సంప్రదించవచ్చని శిరీష ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళలకు ఉచిత వైద్య శిబిరము




**వాసవి వాగ్దేవి వనిత క్లబ్ కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**కరీంనగర్ బ్యూరో, జులై 11 (జనంసాక్షి) :** వాసవి వాగ్దేవి వనిత క్లబ్ కరీంనగర్ ఆధ్వర్యంలో గురువారం రోజు మహిళలకు ఉచిత వైద్య శిబిరము నిర్వహించినారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు వాసవి యన్ ఆర్ రవిచంద్రన్ , చిత్ర దంపతుల వివాహ దినోత్సవ సందర్భంగా ఈ వైద్య శిబిరాన్ని హౌసింగ్ బోర్డ్ లో గల తాత్విక నర్సింగ్ హోమ్ లో వారి సహకారం తో నిర్వహించడం జరిగిందని రవిచంద్రన్, చిత్ర దంపతులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మహిళ వైద్యురాలు, గైనకాలజిస్ట్ డాక్టర్ తాత్విక ప్రసాద్, డాక్టర్ రవికిరణ్ పాల్గొని మహిళలకు పరీక్షలు చేసి తగిన సలహాలు సూచనలు ఇచ్చినారని అవసరం ఉన్నవారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు మాడిశెట్టి ఉమాదేవి, ఉపాధ్యక్షురాలు లత, తిరుపతమ్మ, రాజమణి, ఇందిర, మంజు నిర్మల, వాగ్దేవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వార్డుల సందర్శన

**8 మరియు 9వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**పెద్దపల్లి,జూలై 11(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణం లోని 8 వార్డ్ మరియు 9వ వార్డులో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పర్యటించారు .ఎమ్మెల్యే వార్డు సమస్యలను ఇంటింటికి వెళ్లి ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు 8 మరియు 9వ వార్డులో పర్యటించడం జరిగిందని ఎనిమిదో వార్డులోని విద్యానగర్ నందు డ్రైనేజ్ సమస్య తమ దృష్టికి వచ్చిందని ఆ వార్డు ప్రజలు డ్రైనేజతో ఇబ్బంది పడుతున్న విషయం వాస్తవమని దానికి సంబంధించిన అక్కడున్నటువంటి ఇంటి యజమానులను పిలిపించి మాట్లాడడం జరిగిందని అతి త్వరలోనే డ్రైనేజ్ పరిష్కారం చేయడం జరుగుతుంది అని అలాగే పక్క వీధిలో కూడ ఇలాంటి డ్రైనేజ్ ఇబ్బంది ఉన్నందున ఆగస్ట్ లోపు డ్రైనేజ్ పనులు మరియు సీసీ రోడ్డు పనులను మొదలుపెట్టడం జరుగుతుంది అని ఈరెండు వార్డుల్లో మీషన్ భగీరథ మంచి నీటి సమస్య లేదని తమ దృష్టికి వచ్చిందని ఇంక ఏమైనా ఇంటింటికి మిషన్ భగీరథ నల్లాలు కానీ చిన్న చిన్న పైపు లైన్ పనులు ఏమైనా ఉన్నా కానీ రాబోయే రోజుల్లో అమృత్ స్కీం లో పెట్టి అట్టి పనులను కూడా పూర్తి చేయడం జరుగుతుందని ఇప్పటికే ఉన్నటువంటి పనుల టెండర్లు దాదాపు 70% వరకు పూర్తి చేసుకోవడం జరిగిందని పెద్దపల్లి పట్టణంలో దశలవారీగా అన్ని పనులు చేయడం జరుగుతుందని 8 వార్డ్ గౌరవ కౌన్సిలర్ భాగ్యలక్ష్మి సన్నీ కోరిక మేరకు ఇంకా ఎక్కడెక్కడ పనులు పూర్తికాలేదో పెండింగ్ ఉన్నటువంటి పనులను రాబోయే రెండో విడతలో పెండింగ్ పనులన్ని పూర్తి చేస్తామని పార్టీలకతీతంగా జండా ఎజెండా అనే లేకుండా పెద్దపెల్లి జిల్లా హెడ్ క్వార్టర్, పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం మరియు అసెంబ్లీ నియోజకవర్గం అయినందున పెద్దపల్లి పట్టణాన్ని రాబోయే రోజుల్లో ఆశ్చర్యపోయే విధంగా అన్ని విధాల అభివృద్ధి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ,గౌరవ 8 %డ% 9 వార్డు కౌన్సిలర్లు బొంకురి భాగ్యలక్ష్మి సన్నీ మరియు ఎరుకల కల్పన రమేష్ ,గౌరవ కౌన్సిలర్లు,మున్సిపల్ మేనేజర్ శివ ప్రసాద్ ఏఈ సతీష్ మున్సిపల్ సిబ్బంది,మెప్మా సిబ్బంది,విద్యుత్ సిబ్బంది మరియు హెల్త్ డిపార్ట్మెంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం...

జరుపుకుంటారు.వరల్డ్ పాపులేషన్ డే సెలబ్రేషన్స్ లో భాగంగా జులై 11 నుంచి 24వ తేదీ మధ్యన హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ లో ఫ్యామిలీ ప్లానింగ్ సర్వీసెస్ ఎన్ ఎస్ వి టూబెక్టమి ఆపరేషన్సుచేయడం జరుగుతుంది .దీనికి సంబంధించి సర్వే ఆశాల వర్కర్ల ద్వారా జరుగుతుంది. అర్హులైన దంపతులు వారి పేర్లు నమోదు చేసుకొని ఫ్యామిలీ ప్లానింగ్ సర్వీసెస్ ను సద్వినియోగం చేసుకోగలరు.ఈ అవగాహన ర్యాలీ లో వైద్యులు ఫరహానుద్దీన్ ,విజయ్ కుమార్, మహోన్నత, సంధ్యారాణి, కార్తీక్, హిమబిందు, శంకర్ రెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, సూపర్వైజర్స్ స్వరూప, రత్నకుమారి, అరుణ, సదానందం ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు ఆశాలు తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన హామీలు అమలు చేస్తాం

రాష్ట్రంలో ఇప్పటికే పాలు సంక్షేమ పథకాలను అమలు చేశామని రెండు లక్షల రైతు రుణమాఫీ చేసిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు పింఛన్లు ఇంకా అనేక సంక్షేమ పథకాలపై దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. డీఎస్సీ ద్వారా ఇప్పటికే టీచర్ల ప్రక్రియ మొదలైందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రకాష్ రావు దామోదర్ రావు మహేందర్ సతీష్ అబ్బయ్య గౌడ్ రామన్న శ్రీనివాసరావు వేగోళం శంకర్ గౌడ్ నీరటి శంకర్ దాసరి సతీష్ సిద్ధ తిరుపతి చింతల రాజు దున్నపోతుల రాజయ్య తో పాటు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు

ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రెగ్యులర్ గా హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి వారి ఇంటికి వెళ్ళి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో చేరుకునేలా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు.పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని, దీనికి అనుసరించాల్సిన విధానం గురించి ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. పిల్లలకు మంచి అలవాట్లు, వ్యక్తిత్వం పెంపొందించే విధంగా నీతి కథలు, మోరల్ స్టడీస్ బోధించాలని, విద్యార్థుల ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు.విద్యా సంవత్సరం ముగిసే నాటికి మన పాఠశాలలో ఉన్న విద్యార్థుల్లో కనీసం 90 శాతం మంది విద్యార్థులు విద్యా ప్రమాణాలను సాధించడమే లక్ష్యంగా మనమంతా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి నెల 3వ తారీఖు కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి విద్యా ప్రమాణాల పురోగతిపై చర్చించాలని, ఈ సమావేశాల మినిట్స్ కాపీలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనాభా నియంత్రణ పద్దతులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్**

పెద్దపల్లి,జూలై 11(జనంసాక్షి) : జనాభా నియంత్రణ పద్దతులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు.గురువారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి అయ్యప్ప టెంపుల్ మీదుగా తిరిగి ప్రభుత్వ ఆసుపత్రికి వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, కుటుంబ నియంత్రణ పద్ధతులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సంబంధిత వైద్యాధికారులకు సూచించారు. అంతర అనే ఇంజెక్షన్ మహిళలు తీసుకుంటే 3 నెలల వరకు పిల్లలు పుట్టే అవకాశం ఉండదని, దీనివల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, ఈ ఇంజక్షన్లు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని, అవసరమైన వారు వీటిని వినియోగించుకోవాలని డీఎంహెచ్ఓ తెలిపారు.పిల్లలు పుట్టకుండా మగవారికి ఎన్.ఎస్.వి. ఆపరేషన్లను ఎన్టిపిసి ధన్వంత్రి ఆసుపత్రి ద్వారా మన జిల్లాలో నిర్వహిస్తున్నామని, ఆడవాళ్లకు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో పిల్లలు పుట్టకుండా ట్యూబెక్టమి ఆపరేషన్ నిర్వహిస్తున్నామని అన్నారు. తాత్కాలికంగా పిల్లలు పుట్టకుండా



నిరోద్ , ఐ పిల్ వాడకం పద్ధతులు ఉన్నాయని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎడిపిహెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్న, ప్రోగ్రాం అధికారి వి.వాణిశ్రీ, వైద్యాధికారులు డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ రామకృష్ణ, ఎం.ఎల్.హెచ్.పి లు డాక్టర్ అభినయ్, డాక్టర్ కీర్తన, స్టాటిస్టికల్ అధికారి సాలమ్మ, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, ఎంపిహెచ్ఓ టి.రాజేశం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థను ప్రమాదాలు లేని సంస్థగా తీర్చి దిద్దాలి

## కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థకు పేరు తీసుకురావాలి

## డిపిఎంఎస్ (మైనింగ్) బానోతు వెంకన్న

**యైటీంక్లయిన్ కాలని జూలై 11 (జనంసాక్షి):** సింగరేణి సంస్థను ప్రమాదాలు లేని సంస్థగా తీర్చి దిద్దాలని అలాగే కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థకు పేరు తీసుకురావాలని హైదరాబాద్ రీజియన్-2 డిఎంఎస్ (మైనింగ్) బానో తు వెంకన్న సూచించారు. ఆర్జీ-2 ఏరియాలోని ఎన్‌సీఓఏ క్లబ్ నందు గురువారం సింగరేణి వ్యాప్తముగా సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ ఆవశ్యకత, అమలుపరచటం, కార్మిక సంఘాల పాత్ర అనే అంశంపై కార్పొరేట్ అంతర్గత భద్రతా విభాగము ఆధ్వర్యంలో ఆర్జీ రీజియన్ లోని ఆర్జీ-1,2,3, ఏఎల్పీ, భూపాలపల్లి ఏరియాల జనరల్ మేనేజర్లు, ఏరియా సేఫ్టీ అధికారులకు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం నాయకులకు, ఆర్జీ రీజియన్‌లోని అన్ని గనుల, డిపార్ట్మెంట్ల పిట్ సెక్రటరీలకు, వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్లకు ఒక్క రోజు వర్క్‌షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గని ప్రమాదాలలో మరణించిన ఉద్యోగులకు రెండు నిముషాలు మౌనం పాటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భముగా హైదరాబాద్ రీజియన్-2 డిఎంఎస్ (మైనింగ్)ఎన్. నాగేశ్వర్ రావు, బానోత్ వెంకన్నలు మాట్లాడుతూ పని ప్రదేశాలలో సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్‌ను అనుసరించి గనుల మరియు డిపార్ట్మెంట్ల వారీగా భద్రతా సూత్రాలను పాటిస్తూ పని చేయాలని, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతతో మన సేఫ్టీ మన భాద్యతయని మనతోపాటు మన తోటి కార్మికులకు కూడా రక్షణపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో సింగరేణి వ్యాప్తముగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దానిలో భాగముగా సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ ఆవశ్యకత, దానిని అమలుపరచటంలో ట్రేడ్ యూనియన్ పాత్ర అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించు కుంటున్నామని అన్నారు. సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ ముఖ్య ఉద్దేశం పని ప్రదేశాలలో చట్ట ప్రకారం తీసుకొనవలసిన భద్రతా పరమైన ఆరోగ్య పరమైన, సంక్షేమంపై చర్యలపై అవగాహన కల్పిచాలని తద్వారా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలను తీసుకోని ప్రమాధాలు నివారించటమేనని అన్నారు. అన్నీ ఏరియాల ఏరియా సేఫ్టీ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గతంలో జరిగిన ప్రమాదాలు, సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ ఆవశ్యకత గురించి వివరించారు. జీఎం(సేఫ్టీ) కార్పొరేట్ కె.గురువయ్య ఈ వర్క్‌షాప్‌లో నేర్చుకున్న అంశాలను పని ప్రదేశాలలో ప్రతి ఒక్క ఉద్యోగి పాటించేలా చర్యలను తీసుకొని, రక్షణ చర్యలలో ఉద్యోగులందరినీ భాగస్వామ్యులను చేయాలని తద్వారా సింగరేణి సంస్థను ప్రమాదాలు లేని సంస్థగా తీర్చి దిద్ది కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థకు పేరు తీసుకురావాలని కోరారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా డిఎంఎస్, మైనింగ్, హైదరాబాద్ రీజియన్-2, ఎన్. నాగేశ్వర్ రావు, జిఎం (సేఫ్టీ) కార్పొరేట్ కె.గురువయ్య జీఎం ఏఎల్పీ వెంకటేశ్వర్లు, ఎన్.వెంకటేశ్వర్ రావు, ఓసిపి-3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, అన్నీ ఏరియాల ఏరియా సేఫ్టీ అధికారులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# వృత్తులు వేరైనా నెత్తురు ఒకటే :పాప శివరాములు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 11 (జనం సాక్షి)**వృత్తులు వేరైనా నెత్తురు ఒకటేనని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు అన్నారు. కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కుల సంఘాలతో గురువారం కామారెడ్డి లోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం లో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీసీ కులాలందరూ ఒక్కటైతే రాజ్యాధికారం మనదే అన్నారు. వృత్తులు వేరైనా వారి నెత్తురు ఒకటే గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ కుల గణన కుల ప్రతిపాదన చేస్తాం అని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మరియు కర్ణాటక ముఖ్యమంత్రి సీతారామయ్య కామారెడ్డి బహిరంగ సభలో బీసీ కులగణను జరుపుతామని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జీవో నెంబర్ 26 తీసుకొచ్చి 150 కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించడం జరిగిందిన్నారు. అందుకు 8 నెలలు గడిచిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాలను చిన్న చూపు చూస్తుందన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాలన్నీ ఏకమైతే ప్రభుత్వాన్ని మేమే ఏర్పాటు చేసుకునే శక్తి ఉందని ప్రభుత్వం ఇకనైనా బిసి కులగణన చేపట్టి 42 శాతం కేటాయించి స్థానిక సంస్థ ఎన్నికలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సాప శివరాములు, జిల్లా ఉపాధ్యక్షులు మారోజు మోహనా చారి, ఆజి అబ్దుల్ అజీజ్, సిహెచ్ రాజయ్య, దండగుల లింగమయ్య, జిల్లా సహాయ కార్యదర్శి పి ప్రవీణ్, కామారెడ్డి టౌన్ అధ్యక్షులు జె నర్సయ్య, దర్జీ జిల్లా సంఘం అధ్యక్షులు ఎస్ నారాయణ, ఒడ్డెర సంఘం అధ్యక్షులు రాజు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కె గంగారం, పి నర్సింలు, దూదేకుల నూర్బాశ, అధ్యక్షులు మహమ్మద్ షాదుల్లా, ఉపాధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మేదర అవుసుల పద్మశాలి పూసల గంగపుత్ర ముదిరాజ్ గౌడ రజక మొదలగు సంఘ నాయకులు పాల్గొన్నారు.



# న్యాయవాదుల విధుల బహిష్కరణ



**కామారెడ్డి జిల్లా ప్ర తి నిధి జులై 11 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కోర్ట్ న్యాయవాదులు విధులు బహిష్కరణ చేశారు.సిద్దిపేటలో న్యాయవాది పై పోలీసుల దాడికి నిరసనగా కామారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదులు గురువారం విధులను బహిష్కరించడం జరిగింది. కామారెడ్డి అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా కోర్టు విధులను బహిష్కరించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోలా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాదులపై పోలీసులు తరచూ దాడి చేయడం సమంజసం కాదని అడ్వకేట్ బార్ అసోసియేషన్ కామారెడ్డి తరపున తీవ్రంగా ఖండి స్తున్నామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ వారి పై బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణకు మెమోరండం అందజేస్తామని అన్నారు. అదేవిధంగా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను అమల్లోకి తీసుకురావాలని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బండారి సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు చింతల గోపి, జగన్నాథం, అమృతరావ్, శ్యాం గోపాల్ రావ్, శ్రవణ్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# రైతుబంధు డబ్బులు జమలో తీవ్ర జాప్యం

## ముత్తారం మాజీ ఎంపిపి సుధాటి రవీందర్ రావు



**ముత్తారం(జనం సాక్షి)** ఖరీఫ్ పంట పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్న రైతుల అకౌం ట్లలో ప్రభుత్వం రైతుబంధు నిధులను జమ చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని ముత్తారం మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవిందర్ రావు అన్నారు. గురువారం రోజున ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన మాట ప్రకారం రైతు బంధు నిధులను రైతుల అకౌంట్లలో జమ చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి నెలలు కావస్తున్న ఇంత వరకు పెట్టుబడి సాయం అందించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేయాలనుకున్న రైతు బంధు నిధులను మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం వేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేసి రైతుల అకౌంట్లలో జమ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా డిసిసిబి చైర్మన్ కొండూరి

## రవీందర్‌రావు జన్మదిన వేడుకలు



**ఎల్లారెడ్డిపేట, జూలై 11, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవ సాయ సహకారం సంఘ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనంలో నాప్స్ కాబ్, డిసిసిబి చైర్మన్ కొండూరి రవీందర్‌రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణి చేశారు. గుండా రపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు సహాయ సహకారాలు అందించడానికి రవీందర్‌రావు అందరికి అందుబాటులో ఉన్నారన్నారు. రైతుల శ్రేయస్సు కోరే కొండూరి రవీందర్‌రావు నిండు, నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు నేవూరి వెంకట నరసింహారెడ్డి, జంగిడి సత్తయ్య, కోనేటి ఎల్లయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుల హసన్, ఎనగందుల నరసింహులు, బందారపు బాల్‌రెడ్డి, శామంతుల అనిల్, వడ్నాల లక్ష్మణ్, బస్వపురం మల్లయ్య, జుబేర్, నేవూరి సుధాకర్, సంఘ సిబ్బంది కులేరి కిషోర్, రఘువేందర్‌లు పాల్గొన్నారు.

## ఈ నెల 13న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి



**ఎల్లారెడ్డిపేట, జూలై 11, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలో లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఈ నెల 13న పంపిణి చేయడం జరుగుతుందని మండల తహాశీల్దార్ బోయిని రామచంద్రం గురువారం తెలిపారు. మండల కేంద్రంలోని నేవూరి లక్ష్మి మల్లారెడ్డి పంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాలకు చెందిన 151 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణి చేయడం జరుగుతుందని తహాశీల్దార్ బోయిని రామచంద్రం తెలిపారు.

# ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు




**ఎల్లారెడ్డిపేట, జూలై 11, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గురువారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు.ఈ సందర్భంగా బిజెపి మండల మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు నంది నరేష్, నాయకులు సందుపట్ల రాజిరెడ్డి, పారుపల్లి సంజీవరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, యమగొండ కృష్ణారెడ్డి, గాజుల దాసు, మిర్యాల్‌కర్ రవి, బుర్క వేణు, సత్యంరెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ సాయి కిరణ్, మోహన్, సన్నీ, అజయ్, బాలకిషన్, ఎండపెల్లి కిరణ్, వడ్నాల భాస్కర్, చేకూటి రాజు ప్రవీణ్, బీపేట రమేష్, తిరుపతి, గన్న తిరుపతిలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకల పంపిణీ

**బోధన్, జూలై 11 ( జనంసాక్షి ) :** సాలూర మండల కేంద్రంలోని దళితవాడ ప్రాథమిక పాఠశాలలో గురువారం బీటెక్ విద్యార్థిని లింబూరి తేజస్విని జన్మదినం సంధర్బంగ ఆమె కుటుంబ సభ్యులు విద్యార్థులకు పలకలు, బలపాలు, నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా ఆమె కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, పుట్టిన రోజు సంధర్బంగ చాలా మంది వృధాగా ఖర్చులు చేస్తారని అలా కాకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. పాశ్చాత్య సంస్కృతిలో భాగంగా కేక్ కటింగ్ లాంటి హంగామా చేయరాదని, అట్టి డబ్బులతో పాఠశాలలో గాని ఇతర సేవా కార్యక్రమాలలో గాని చేపట్టాలని కోరారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బీనా కుమారి, పాఠశాల కమిటీ చైర్మెన్ రాజమణి, ఐడీసీఎంఎస్ డైరెక్టర్ రాజాగౌడ్, లైబ్రరీ చైర్మన్ స్వామిగౌడ్, సింగడి పాండు, సరిడే సాయిలు, రావుల లక్ష్మణ్, యాదు, సుభాష్, సంతోష్, జర్నలిస్టు లింబూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# వసతి గృహాల సమస్యల పరిష్కరించాలి

### టీజీవీపీ ఆధ్వర్యంలో ధర్నా

**బోధన్, జులై 11 ( జనంసాక్షి ) :** తెలంగాణ విద్యార్థి పరిషత్ వాటర్ ప్లాంట్ చెడిపో బోధన్ డివిజన్ ఆధ్వర్యంలో గురు వారం జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ బోధన్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఎంఆర్ఓ కు మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ మాట్లాడుతూ, బోధన్ నియోజకవర్గంలో పలు సంక్షేమ వసతి గృహాలు కొన్నేళ్ల నుంచి అద్దె భవనాల్లో కొనసాగిస్తున్నారని, విద్యార్థులకు హాస్టల్లో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో బోధన్ లోని రాకాసిపేట్ ఎస్సీ బాలుర స్పెషల్ హాస్టల్ 2010 నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనంలో కొనసాగిసు న్నారన్నారు. గదిలో స్థలం సరిపోక విద్యార్థులు పాఠశాల గదుల్లో నిద్రిస్తున్నారని, పది రోజులుగా బోరుల నుంచి నీరు రాకపోవడంతో మున్సిపల్ వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారన్నారు. అలాగే బోధన్ లోని శక్కర్ నగర్ ఎస్సీ బాలురు హాస్టల్లో ఆవరణలో నీళ్లు నిలుస్తుందని, పట్టణ కేంద్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ పాఠశాల కళాశాల బాలుర బాలికల 11 ఉండగా ఐదింటికి మాత్రమే సొంత భవనాలు ఉన్నాయన్నారు. కాబట్టి మిగతా వాటికి కూడా సొంత భవనం నిర్మించే విధంగా అధికారులు దృష్టి వహించాలని కోరారు. అలాగే రెంజల్ లోని బీసీ బాలికల హాస్టల్ బాత్రూంల డోర్స్ సరిగా లేకపోవడంతో పాటు యిందన్నారు. నవీపేట్ లో ఎస్సీ బాలుర హాస్టల్ ను పురాతన భవనంలో నడిపిస్తున్నారని, ఐదేళ్ల నుంచి పరుపులు సరఫరా కావడం లేదన్నారు. వెంటనే హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలె నాగేష్, నాయకులు శివ, లోకేష్, మన్మధ, ప్రసాద్, రామ్, ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 11 (జనం సాక్షి)**గ్రామపంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని, గ్రామపంచా యతీల్లో మల్టీ పర్పస్ విధానంను రద్దుచేయాలని,తెలంగాణ ప్రగతి శీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఆర్. రమేష్ డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహిం చారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులుఆర్. రమేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పరిష్కరించకపోతే భవిష్యత్తులో కార్మిక వర్గం పెద్దఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హేచ్చరించారు.రాష్ట్ర వ్యాప్తంగా అలాగే కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా గత అనేక నెలలుగా జీతాలు రాక గ్రామపంచాయతీ కార్మికులు అవస్థలు పడుతున్నా పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు లక్షల్లో ప్రతినెల జీతాలు తీసుకుంటూ గ్రామపంచాయతీ కార్మికులకు ఆకలితో అలమటింపజేయడం తగదన్నారు. వెంటనే జిల్లా అధికారులు ప్రభుత్వ అధినేతలు చర్యలు తీసుకొని పెండింగ్ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సి పాలిటీలో 60 జీఓ అమలు చేస్తూ గ్రామపం చాయ తీకి వర్తింపచేయకపోవడం కార్మికుల శ్రమని పరోక్షంగా దోచుకోవడం అని ఎద్దేవా చేసారు. 60 జీవో అమలు చేసి పిఆర్సి వర్తింపచేయాలని కోరారు.12,769 గ్రామపం చాయతీలో సుమారు 60 వేల మంది పనిచేస్తున్న పీఎఫ్ వర్తింప చేయక పోవడం వల్ల ఈడీఎల్ అమలు కావట్లేదన్నారు, పెన్షన్ కూడా వర్తించక పోవడంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికు లం దర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ కు ఎ ఐ పి కె ఎం ఎస్ బి.కిషోర్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు జి.సురేష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, ఎ ఐ పి కె ఎస్ జిల్లా నాయకులు ఎస్ కిషోర్, మండల నాయకులు కె.గోపాల్, ఆర్ వెంకట్,పాటి రాజాం, సైదులు, లక్ష్మణ్, బాల్ రాజవ్వ, రాజమణి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ప్రవీణ్ మహారాజ్



**బోధన్, జులై 11 ( జనంసాక్షి ) :** తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ప్రవీణ్ మహా రాజ్ ను ఎన్నుకున్నారు. గురు వా రం నిజామా బాద్ పట్ట ణంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్య ం లో నూతన ఎన్నికల ప్రక్రియలో భాగ ంగా ఏకగ్రీవంగా నూతన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మిగతా కార్య సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగ ంగా. బోధన్ పట్టణానికి చెందిన. ప్రవీణ్ మహారాజ్ ను జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి. బోధన్ బ్రాహ్మణ సమావేశం. మాజీ అధ్యక్షులు వినోద్ పట్వారి, మాజీ ఉపాధ్యక్షులు ఉమా నందు వైద్య, రాజు కులకర్ణి, విజయ్ కుమార్ కులకర్ణి, బోధన్ బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా బ్రాహ్మణ సంఘం మరియు బోధన్ పట్టణ బ్రాహ్మణులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆపరేషన్ నిమిత్తమై యువతికి సకాలంలో రక్తాన్ని అందజేసిన యువకులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 11 (జనం సాక్షి )**రక్త దానానికి ముందుకు రావడం అభినందనీ యమని, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వ యకర్త డాక్టర్ బాలు అన్నా రు.కామారెడ్డి జిల్లా కేంద్రం లోని ప్రైవేటు వైద్యశాలలో అనురాధ కి ఆపరేషన్ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన యువకులు మంతెన వంశీకృష్ణ,శ్రీకాంత్,శేఖర్,శ్రావణ్ కుమార్ లు ముందుకు వచ్చి రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు గురువారం తెలిపారు.రక్తనిధి కేంద్రాలలో రక్త నిల్వలు లేకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడడం జరుగుతుందని,కామారెడ్డి రక్తదాతల సమూహం ఐవిఎఫ్ ఆధ్వర్యంలో చేస్తున్న రక్తదాన కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి ముందుకు వచ్చిన యువకులు ఆదర్శంగా నిలిచారని రక్తదానం చేసిన రక్తదాతలకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరఫున అభినందనలు తెలియజేశారు

# ఇసుకతో దుమ్ము లేపుతున్న ఎమ్మెల్యే

## జనం కోసం పని చేయాలని హితవు

**కామారెడ్డి జుక్కల్ జులై (జనంసాక్షి)** అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాపై ప్రజలు మండిపడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేకంగా చొరవ తీసుకుని అక్రమ ఇసుక రవాణాపై చర్యలు చేపట్టే విధంగా సంబంధించిన అధికారులకు ఆదేశాలు అందజేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని బిచ్కుంద మండలంలో గల హజ్గుల్ గ్రామ ఇసుక క్వారీ నుంచి ఇసుకను తరలిస్తున్న లారీల ద్వారా దుమ్ము, ధూళీ లేస్తూ రోగాలపాలవుతున్నామంటూ హజ్గుల్, గోపన్పల్లి, బిచ్కుంద గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం నాడు ఇసుక టిప్పర్లు, లారీలను అడ్డుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మార్గం ద్వారా టిప్పర్లు, లారీలు అధిక లోడుతో తిరుగుతున్నందున ఇళ్లల్లోకి, దుకాణాల్లో దుమ్ము, ధూళి రావడంతో రోగాలతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇసుక లారీలతో రోడ్లన్నీ పాడైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.



పోలీసులు రెవెన్యూ శాఖ అధికారులు ప్రజల కోసం పని చేయాలని హితవు పలికారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక క్వారీల నుంచి అక్రమ ఇసుక రవాణా ఆపేసి, అనుమతి ద్వారా ఇసుక రవాణా చేయాలని, అంతేగాకుండా తమ గ్రామం మీదుగా కాకుండా వేరే మార్గం గుండా పంపే ఏర్పాట్లు చేయాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## సహకార సంఘం చైర్మన్ ను సన్మానించిన ఎడపల్లి కాంగ్రెస్ నాయకులు

**ఎడపల్లి, జూలై 11 ( జనంసాక్షి ) :** తెలంగాణ రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ బాధ్యతలు చేపట్టిన మానాల మోహన్ రెడ్డిని గురువారం ఎడపల్లి కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. డిసిసి అధ్యక్షులు అయిన మానాల మోహన్ రెడ్డికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ పదవి దక్కిన విషయం తెలిసిందే. ఈ మేరకు నేడు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాపునగర్ లింగం, ఎడపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరెండ్ల నవీన్, కాంగ్రెస్ నాయకులు రత్నాకర్ రెడ్డి, ప్రసాద్ తదితరులు చైర్మన్ ను కలిసి ఘనంగా సన్మానించారు.

# బొగ్గు గనులు వేలం వేయకుండా ప్రభుత్వంపై ఐక్య పోరాటాలు

**సింగరేణి అధికారులు సంఘం..సంస్థ రక్షణ కోసం కృషి చేయాలి**

**కార్మికులు చేస్తున్న పోరాటాల్లో అధికారులు కూడా కలిసి రావాలి**

**కోల్‌బెల్ట్ ఎంపీలు పార్లమెంటులో సింగరేణిపై కేంద్రాన్ని నిలదీయాలి**



**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణలో ఉన్న ఏకైక అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ ఐన సింగరేణిని ప్రైవేటీకరణ నుండి కాపాడుకునేందుకు కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావా లని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ పేర్కొన్నారు.గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద జరుగుతున్న రిలే నిరాహారదీక్షలు నాలుగో రోజుకు చేరుకున్న సందర్భంగా దీక్షల్లో కూర్చున్న ఓసిపి-5, సివిల్ డిపార్ట్మెంట్, సి.ఎస్.పి, ఎస్ అండ్ పి సి, జీఎం. కార్యాలయంకు చెందిన కార్మికులు, ఉద్యోగులు, ఏఐటియుసి పిట్ కమిటి నాయకులు, కార్యకర్తలకు దండలు వేసి దీక్షలను ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ తెలంగాణలో ఉన్న అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అని, 130 సంవత్సరాల చరిత్ర కలిగిన, అనుభవం ఉన్న సింగరేణి కాలరీస్‌కు కేంద్ర ప్రభుత్వం ఎం.ఎం.డి.ఆర్ 1957 చట్టాన్ని 2015లో మార్పు చేసి నూతన బొగ్గు బ్లాక్‌లను ఇవ్వకుండా వేలం ద్వారా ప్రైవేటు వారికి ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందని వారు ఆరోపించారు.దీని వల్ల తెలంగాణలో ఉన్న ప్రజలకు, కార్మికులకు, కర్షకులకు తీవ్ర నష్టం జరుగుతుందని, లక్షలాది కుటుంబాలకు బతుకుతెరువు, నీడ కల్పించిన సింగరేణికి కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులను ఇవ్వకుండా వేలం ద్వారా ప్రైవేటు వారికి ఇవ్వడం వల్ల భవిష్యత్తులో సింగరేణి కాలరీస్ కనుమరుగయ్యే అవకాశం ఉందని వారన్నారు.నాయకులు ఎం.ఎ.గౌస్, మద్దెల దినేష్, రేణికుంట్ల ప్రీతం, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ లు పాల్గొనగా , ఈ దీక్షల్లో కూర్చున్న వారిలో ఓసిపి 5 కి చెందిన ఏఐటియుసి ప్రాజెక్టు కమిటి నాయకులు గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, ఎస్.కె.సోహెల్, గుర్రం ప్రభుదాస్, చంద తిరుపతి, ఏలేశ్వరం సత్యనారాయణ, చీకటి అంజయ్య, భక్తి శ్రీనివాస్, మడ్డి కిరణ్, పెర్క రమేష్, జి.ఎం.ఆఫీస్ ఉద్యోగి ఇ.రాజు, సి.ఎస్.పి వన్ ఏఐటియుసి డిపార్ట్మెంట్ కార్యదర్శి బండి మల్లేశ్, నాయకులు బుడిమె సమ్మయ్య, జానిమియా, సివిల్ డిపార్ట్మెంట్ ఏఐటియుసి కార్యదర్శి తాని రాజబాబు, నాయకులు అటికేటి రాజు, ఆకునూరి శంకరయ్య, జెరిపోతుల దేవయ్య, వొన్నాల లక్ష్మి నారాయణ, దాసరి శ్రీనివాస్, ఎస్ అండ్ పి సి ఏఐటియుసి డిపార్ట్మెంట్ కార్యదర్శి రెడ్డి వెంకట స్వామి, బోయిన స్వామి, కే.శ్రీనివాస్, వేణుగోపాల్, గులాం రసూల్, తో పాటు 67 మంది ఉన్నారు.కాగా ఈ దీక్షా శిబిరాన్ని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య సందర్శించి సంఘీభావం తెలుపుతూ సందేశాన్ని ఇచ్చారు. కళాకారులు కొప్పుల రాజనర్సు, పానుగంటి రవి, చీకటి అంజయ్య, గండి ప్రసాద్ లు పాల్గొని చైతన్య గేయాలు ఆలపించి దీక్షల్లో కూర్చున్న వారిని ఉత్సాహ పరిచారు.

# నేడు మండల వ్యవసాయ అధికారిగా బండి ప్రమోద్‌కుమార్



**రామగిరి, జనంసాక్షి :**రామగిరి మండలంలో వరి నాట్లు ఆలస్యమైతే చీడపీడల ముప్పు..వరి నారు మడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మండలంలోని రైతులకు అవగాహన కల్పించారు .ఖరీఫ్ వరి సాగుకు రైతులు సిద్ధమయ్యారు , సాగునీటి వసతి ఉన్న రైతులు ఇప్పటికే చాలా వరకు వరి నారుమళ్లు పోసుకున్నారు.మంచి వర్షాల కోసం మిగితా రైతులు ఎదురు చూస్తున్నారు. అయితే నారు ఆరోగ్యంగా పెరిగి, 25 నుండి 30 రోజుల్లో నాటుకు అందిరావాలంటే.. మేలైన యాజమాన్యం తప్పనిసరి.ఎత్తుమళ్లలో విత్తనం పోసిన తర్వాత నీరు నిల్వ వుండకుండా చూసుకోవాలి ,నీరు నిల్వ వుంటే విత్తనం మురిగిపోతుంది ,మడుల మధ్య కాలువలు ఏర్పాటు చేసుకుంటే నీరు నిల్వ వుండదు. ఏ కారణం చేతైనా పోషకాలను సకాలంలో అందించని రైతాంగం, పిచికారీ రూపంలో అందిస్తే మంచిది.జూన్ 20 నుంచి జులై 15 వరకు నార్లు పోయడం పూర్తి కావాలి ,ఒక వేళ ఆలస్యమైతే జులై నెలాఖరు వరకు నార్లు పోసుకోవచ్చు. ఆ తర్వాత నార్లు పోయడం వల్ల చీడపీడలు ఆశ్రయించే అవకాశా లుంటాయి, చీడ పీడలు ఆశించినప్పుడు వ్యవసాయాధికారుల సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలి.అనవసరంగా రసాయన మందులు వాడటం వల్ల భూసారం తగ్గుతుంది. వీలైనంత మేర సేంద్రియ ఎరువులు మాత్రమనేడు మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్, కమాన్‌పూర్ (ఎఫ్ఏసీ - పూర్తి అదనపు బాధ్యతలు) రామగిరి మండలం వరి నాట్లు ఆలస్యమైతే చీడపీడల ముప్పు.... వరి నారు మడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మండలంలోని రైతులకు అవగాహన కల్పించారు.ఖరీఫ్ వరి సాగుకు రైతులు సిద్ధమయ్యారు,సాగునీటి వసతి ఉన్న రైతులు ఇప్పటికే చాలా వరకు వరి నారుమళ్లు పోసుకున్నారు. మంచి వర్షాల కోసం మిగితా రైతులు ఎదురుచూస్తున్నారు. అయితే నారు ఆరోగ్యంగా పెరిగి, 25 నుండి 30 రోజుల్లో నాటుకు అందిరావాలంటే.. మేలైన యాజమాన్యం నిల్వ వుండదు. ఏ కారణం చేతైనా పోషకాలను సకాలంలో అందించని రైతాంగం, పిచికారీ రూపంలో అందిస్తే మంచిది.జూన్ 20 నుంచి జులై 15 వరకు నార్లు పోయడం పూర్తి కావాలి ,ఒక వేళ ఆలస్యమైతే జులై నెలాఖరు వరకు నార్లు పోసుకోవచ్చు. ఆ తర్వాత నార్లు పోయడం వల్ల చీడపీడలు ఆశ్రయించే అవకాశాలుంటాయి, చీడ పీడలు ఆశించినప్పుడు వ్యవసాయాధికారుల సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలి .అనవసరంగా రసాయన మందులు వాడటం వల్ల భూసారం తగ్గుతుంది. వీలైనంత మేర సేంద్రియ ఎరువులు మాత్రమే వాడాలి.

# అడ్రియాల గని సందర్శించిన డి.ఎం.ఎస్ (మైనింగ్)

**రామగిరి, జనంసాక్షి :** సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ రీజియన్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ( మైనింగ్) ఎం.నాగేశ్వరరావు, డిడిఎంఎస్ ( మైనింగ్) బి.వెంకన్న గురువారం అడ్రియాల లాంగ్‌వాల్ గని సందర్శించారు.ఈ సందర్భంగా గనిలోని 1వ సీమ్ ప్యానల్-3 లో చేస్తున్న సాల్వేజింగ్ పనులు, తీసుకుంటున్న భద్రత చర్యలపై సమీక్ష నిర్వహించి వివరాలను తెలుసుకున్నారు. ముందుగా వారికి ఏ.పీ.ఏ. జనరల్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారి కె.నాగే శ్వరరావు భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. అనంతరం 3-సీమ్ పంచ్ ఎంట్రీని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని, అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహిం చాలని, అందుకు అనుగుణంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. వారితోపాటు ఏరియా ఇంజనీర్ బి.సీతారామం, ప్రాజెక్ట్ ఇంజనీర్ టీ.రఘురాం, ఎస్ఓయం కె.జనార్ధన్, భద్రతాధికారి ఎం. రమేష్ తోపాటు ఇతర అధికారులు ఉన్నారు.

# 18న నిర్వహించే బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకుంటాం

**సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌతమ్ గోవర్ధన్**

**నాల్గవ రోజు రిలే నిరహార దీక్షలు**



**యైటింక్లయిన్ కాలని జూలై 11 (జనంసాక్షి):** ఈ నెల 18న హైదరాబాదులో నిర్వహించే బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకుంటామని భారత కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌతమ్ గోవర్ధన్ అన్నారు. గురువారం జీఎం కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరహార దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. రాష్ట్ర పార్టీ మీ పోరాటానికి పూర్తి మద్దతు తెలుపుతుందని కేంద్ర ప్రభుత్వం, ఎంఎండీఆర్ 11ఏ/15ఏ (2) ప్రకారం నామినేషన్ పద్ధతిలో తెలంగాణ బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలన్నారు. మూడో సారి గెలిచిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అనేక కార్మిక వ్యతిరేక విధానాలను చేపట్టిం దన్నారు. కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాసే విధంగా దొంగ చట్టాలను రూపొంది స్తుందని తెలిపారు. ఈ తప్పుడు కార్మిక వ్యతిరేక విధానాలను మాని తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలని లేనిపక్షంలో ఈనెల 18వ తారీకు హైదరాబాదులో నిర్వహించే గనుల వేలాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్. ప్రకాష్, బీ. శ్యాంసన్, రాజసాగర్, నర్సయ్య, టీ. సాంబశివరావు, సాగె క్రిష్ణ, వెంకటేష్, సంపత్ రెడ్డి, మల్లేష్, విష్ణు మనోహర్, రామయ్య, కుమార్, శ్రీకాంత్, రవికుమార్, కుమారస్వామి, రాజేంద్రప్రసాద్, మధు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు సహకరించాలి

**ఖని టూటౌన్ సీఐ ప్రసాద్ రావు**



**యైటింక్లయిన్ కాలనీ జూలై 11 (జనంసాక్షి) :** శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలని గోదావరిఖని టూటౌన్ సీఐ ఎన్. ప్రసాద్‌రావు అన్నారు. గురువారం ఖని టూటౌన్ సీఐగా ఎన్నికలు ముగిసిన తరువాత మరల నూతనంగా బాధ్యతలు చేపట్టి మాట్లాడారు. రామగుండం కమీషనరేట్‌లో జరిగిన బదిలీల్లో భాగంగా వరంగల్ మల్టిజోన్-1 నుండి ఆకస్మికంగా ఉత్తర్వులు జారీ చేయడంతో టూటౌన్‌కు రావడం జరిగిందన్నారు. ఇక్కడ పని చేస్తున్న బీ. రవీందర్ రామగుండం కమీషనరేట్‌కు బదిలీ అయ్యారు. పట్టణములోని ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలు సహకరించాలని కోరారు. ఏదైనా సమస్య ఉంటే ప్రజలు నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. పోలీసులు ప్రజల కోసమే పని చేస్తారని తెలిపారు. చట్టాలకు లోబడి ప్రతి వ్యక్తి బాధ్యయుతంగా ఉండాలని కోరారు.

# ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్‌కు ఆత్మీయ సన్మానం



**గోదావరిఖని, జనంసాక్షి :**పెద్దపల్లి జిల్లా గంగపుత్ర బెస్త సంఘం యువజన విభాగం అధ్యక్షులు గోలివాడ ప్రసన్నకుమార్ హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ వద్ద రాష్ట్ర మత్స్యశాఖ కార్యాలయంలో నూతనంగా నియమితులైన ఫిషరీస్ కార్పోరేషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్, యువ నాయకులు మెట్టు సాయికుమార్ గంగపుత్ర ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గంగపుత్ర (బెస్త) కులస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, మత్స్యకార సభ్యత్వాలు, సొసైటీలు ఏర్పాటు చేయాలని, పారదర్శకంగా చేప పిల్లల పంపిణీ చేపట్టాలని, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ గంగపుత్రని ప్రసన్నకుమార్ కోరారు.

# చైర్మన్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**కమ్మర్పల్లి11జులై(జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ని గురువారం రోజున కమ్మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకట రవి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ ను కలిసిన వారు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చి మల్లయ్య,నిమ్మ రాజేంద్రప్రసాద్, నల్ల గణేష్ గుప్తా,వేములవాడ జగదీష్, ఉట్నూర్ ప్రదీప్,రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

## ఐఎల్ఓ కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో జనక్‌ప్రసాద్



**గోదావరిఖని, జనంసాక్షి :**మినిమం వేజెస్‌పై ఐఎల్ఓ కో–ఆర్డినేషన్ కమిటీ, కమిషనర్ ఆఫ్ లేబర్, డైరెక్టర్ కృష్ణా ఆదిత్య ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మినిమం వేజెస్ అడ్వైసరి కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్. గురువారం హైదరాబాద్‌లోని లేబర్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐఓఎల్ కో–ఆర్డినేషన్ కమిటీ, కమిషనర్ ఆఫ్ లేబర్, డైరెక్టర్ కృష్ణా ఆదిత్య ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న మినిమం వేజెస్ అడ్వైసరి కమిటీ చైర్మన్ జనక్‌ప్రసాద్. దేశంలో మొదటిసారి ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఐఓఎల్ స్టడీ ప్రకారం మినిమం వేజెస్‌పై చర్చించలేదని మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల శ్రేయస్సు కోసం దేశంలో లోనే మొదటిసారి ఐఓఎల్ సూచనలు తీసుకొని వాటి పై సమగ్రమైన నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ లేబర్ కమిషనర్ గంగాధర్ , సిబ్బంది జాజు, ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి చంద్రశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన జనక్‌ప్రసాద్‌ను వారు సన్మానించారు.

## కారుణ్య నియామకాల ఉత్తర్వుల అందజేత



**రామగిరి, జనంసాక్షి :** రామగుండం–3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 14 మందికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను గురువారం జి.ఎం. కార్యాలయంనందు నిర్వహించిన కార్యక్రమంలో ఆర్జీ–3 జీ.ఎం ఎన్.సుధాకరరావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిసై విధులకు గైర్హాజరు కావద్దని, సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి ముమ్ముందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబం తో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల ప్రతినిధులు జూపాక రాంచందర్, సాయికృష్ణ, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డి.వై.పి.ఎం. గుర్రం శ్రీహరి, జూనియర్ అసిస్టెంట్ క్రాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జీడీకే.1 అండ్ 3వ గనుల్లో నూతన యస్‌డీయల్ యంత్రాన్ని ప్రారంభించిన జీఎం

**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి జీడీకే.1 అండ్ 3 ఇంక్లయిన్‌లో నూతన యస్.డి.యల్ యంత్రాన్ని ఆర్జీ–1 జియం చింతల శ్రీనివాసు, అధికారులు, యూనియన్ నాయకులు ముఖ్యఅతిథులుగా హాజరయి యస్.డి.యల్ యంత్రానికి ప్రత్యేక పూజకార్యక్రమం నిర్వహించి కొబ్బరికాయ కొట్టి భూగర్భ గనిలోకి ప్రవేశపెట్టడం జరిగినది. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ గతంలో ఉన్న జిడికె 1 అండ్ 3 ఇంక్లయిన్‌లోని యంత్రాలు వాటి లైఫ్ టైం (జీవితకాలం) ముగిసినందున నూతన యస్.డి.యల్ యంత్రాన్ని సుమారు 40 లక్షల రూపాయలు కొనుగోలు చేసి ప్రవేశ పెట్టడం జరిగినదని తెలిపారు. ఈ యస్.డి.యల్ యంత్రాల వలన భవిష్యత్తులో నిర్దేశిత లక్ష్యాలు, రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను ఏ ఆటంకం లేకుండా సజావుగా సాగాలని, ఈ యంత్రాల ద్వారా రక్షణకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ ఉత్పత్తి లక్ష్యాలు అధిగమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ డి.వెంకటేశ్వర్‌రావు,సివిల్ డిజియం వరప్రసాద్, ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, గని మేనేజర్ రమేష్, ఇతర అధికారులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి కలెక్టర్ డిపివో,ఎంపిడిఓ లకు వినతిపత్రం



**బోయినపల్లి జులై 02 (జనం సాక్షి)**..బోయిన పల్లి మండల మాజీ సర్పంచులు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు, డిపిఓ వీర బుచ్చయ్య, ఎంపీడీవో జయశీలకు మాజీ సర్పంచులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో గెలిచినప్పటి నుండి గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా మండల స్థాయి అధికారులు జిల్లా స్థాయి అధికారులు సూచించిన విధంగా గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ అప్పులు చేసి పనులు చేశామని కానీ ఇప్పటివరకు బిల్లులు రాక అరి గోస పడుతున్నామని ఎంపీడీవోకు విన్నవించుకున్నారు. గెలిచినా 9 నెలల వరకు చెక్ పవర్ ఇవ్వలేదని అయినా గ్రామాలను అభివృద్ధి పథంలో నిలిపామని తర్వాత కరోనా కష్ట కాలంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ గ్రామాల లో సమస్యలు లేకుండా చూసామని అన్నారు. అధికారులు మెడ పై కత్తి పెట్టిన విధంగా పనులు చేయించుకున్నారని అధికారుల ఒత్తిడి తాళలేక అప్పులు చేసి పనులు చేశామని పనులు చేసి రెండేళ్లు పూర్తి అయిన ఇప్పటివరకు బిల్లులు రావడంలేదని అన్నారు. మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కామని కానీ మేము చేసిన పనులకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని అన్నారు. ఒక్కొక్క సర్పంచ్ లకు 10 లక్షల నుండి 30 లక్షల వరకు పెండింగ్ బిల్లులు రావాల్సి ఉన్నదని వెంటనే ప్రభుత్వం ఆ బిల్లు లను మంజూరు చేసి తమని రోడ్డు మీద పడకుండా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మాజీ సర్పంచులు చిందం రమేష్, బూర్గుల నందయ్య, కన్నం మధు, ఇల్లందుల శంకర్, వంగపల్లి సత్యనారాయణ రెడ్డి,గుంటి శంకర్ , అక్కనపల్లి కరుణాకర్,కొప్పుల స్వామి,జూలపల్లి అంజన్ రావు,ఆరేపల్లి రాజు, ల్యాధ రమేష్, రంగి తిరుపతి, గుడ్ల శ్రీనివాస్ లుఉన్నారు.

## ఆర్మూర్ డివిజన్ యుఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక




**ఆర్మూర్, జూలై 11 ( జనం సాక్షి):**ఆర్మూర్ డివిజన్ ప్రాంతంలో నెలకొన్న ప్రభుత్వ విద్యారంగ సంస్థలపై నిరంతరం పోరాటాలు చేస్తూ విద్యారంగ సమస్యల పట్ల ప్రభుత్వంపై పోరాడుతుందని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు సిద్ధల నాగరాజు, జవహర్ సింగ్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని స్థానిక సివిఆర్ జూనియర్ కళాశాలలో ముఖ్యఅతిథిగా హాజరైన యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి అధ్వర్యంలో 13 మందితో కమిటీని ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వ విద్యార్థులకు సరిపడా పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్స్అందలేవన్నారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు పరచాలని, ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని లేనియెడల యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం తరపున ఉద్యమాలు చేసా_తమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## నూతన చైర్మన్ లను సన్మానించిన కాంగ్రెస్ నాయకుడు





**ఆర్మూర్, జూలై 11 ( జనం సాక్షి):**తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా నియమితులైన ఈరవత్రి అనిల్, మానాల మోహన్ రెడ్డికి ఆర్మూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎస్.కె బబ్లు ఇరువురికి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు అభిమానులు కార్యకర్తలు ఉన్నారు.

## రేపు షాది ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కేకే మహేందర్ రెడ్డి



**ముస్తాబాద్ జులై 11(జనం సాక్షి )** ముస్తాబాద్ మండల పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను శనివారం పంపిణి చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు .మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 76 కళ్యాణ లక్ష్మి చెక్కులు వచ్చినట్లు తెలిపారు. అవునూర్ గ్రామానికి 5, బంధనకల్4చీకోడ్ 3, చిప్పలపల్లి 3గూడెం 4, కొండాపూర్ 8, మద్దికుంట 3మోహిని కుంట 3మొట్టయి పల్లి 4, ముస్తాబాద్ 18,పోతుగల్ 9,తెర్లుమద్ది 7, తుర్కపల్లి 1, నామపూర్ 4 మంజూరు అయినట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ జిల్లా ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు , కావున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు లబ్ధిదారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు

## టీజీబీ బ్యాంకు మేనేజర్ కు సన్మానం



**ఎడపల్లి, జూలై 11 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని దక్కన్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సాయి మేఘనను మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఐకేపీ ఎడపల్లి మండల ఏపీఎం సాయిలు, సీసీ భాస్కర్, వివోఏ సుదర్శన్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి, కార్యదర్శి కె జ్యోతి, ఓబీ మేరీమాత, టీజీబీ బ్యాంక్ మిత్ర న్యావనంది జ్యోతి తదితరులు బ్యాంక్ మేనేజర్ ను సన్మానించిన వారిలో ఉన్నారు.

## ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ చేయాలి కమ్మర్పల్లి ఎంపీఓ సదాశివ్



**కమ్మర్పల్లి11జులై( జనంసాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమ హోత్సవంలో భాగంగా మండలంలోని కోనసముంధర్ గ్రామంలో గురువారం రోజున మహిళా సమైక్య సంఘం సభ్యులకు మొక్కలను అందజేసిన ఎంపీఓ సదాశివ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాదు వాటి సంరక్షణ బాధ్యత కూడా విధిగా మనమే తీసుకోవాలని మహిళలకు సూచించారు. గ్రామంలోని ప్రతి ఇంటి ముందు మొక్కలు పెంచేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నవీన్ గౌడ్, సిసి వర్ణం శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ గోపాల్,కరో బార్ మోహన్, గామ మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.